Regd. No. H/NL 18

ఒక్కప్రతి 40 పైసలు

శుక్రవారం 23-8-74

**కౌసా+**

చెందామందు సేవించండి, ఆయాసము వెంటనే నివారణయగును. కళ్ళె(శ్లేష్మ)ముగా తెగిపోయి హాయిగా నుండును. 'ఇసినోఫీలియా' కు చాలామంచిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలముకలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మిలీ రు 4-75

**వి. యస్. ఫార్మా**

రాయాజీవీధి - నెలూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 34

**పవర్ కెపాసిటర్సు**

'సాస్త్రో'- పెట్రోల్ సేవర్, 'ఆటోడిప్'- ఆటోమాటిక్ హెడ్‌లైటు డిప్పర్, సింగిల్ ఫేజింగ్ ప్రివెంటర్సు, ఒల్టేజి స్టెబిలైజర్సు, వైండింగ్ వైర్సు, మరియు ఇండస్ట్రియల్ ఎలెక్ట్రికల్ ఎక్విప్‌మెంట్సు మా వద్ద కలవు.

**వెబర్ ఎలక్ట్రిక్ ప్ర. లి.,**

కన్సల్టింగ్ ఇంజనీర్సు

జిల్లా కోర్టు రోడుకు - నెల్లూరు-3.

# జిల్లారాజకీయాలు-

## ఆశానిరాశలమధ్య మంత్రిత్వం
## శ్రీనివాసులు రెడ్డి వూగిసలాట

జిల్లా రాజకీయాలు స్తబ్దుగా వున్నాయి; ఏ చలనమూలేదు. ముఖ్యమంత్రి వెంగళరావు ఎవ్వరూ కదిలేమెదిలే వీలులేకుండా, ఎవరి కదిపే అవకాశం లేకుండా చేశాడని విన్తుంది.

బ్రహ్మానందరెడ్డిగారు చాల పవర్‌ఫుల్ చీఫ్ మినిస్టర్ క్రింద లెక్క. ఆయన హయాంలో రాజకీయాలు గందరగోళంగా వుండేవి ఆఖరుకు అందరూ ఆయన్ను బలపరచినా, తాముమాత్రం కొట్టుకొని చచ్చేవారు. ఆయన ఈ కీచులాటలు పోట్లాటల వినోదాన్ని చూస్తూ, టోపీ సవరించుకుంటూ, ముక్కు ను ప్రక్కకు నెట్టి, మూతి బిగబట్టి, ఆనందిస్తూవుండేవాడు. ఇప్పుడదీలేదు; ఇదీలేదు. ఎవరు వెంగళ

**పరిశీలకుడు**

రావు మనుషులో, ఎవరుకాదో; వెంగళరావు —ఎవరికి విహితుడో, ఎవరికి విరోధో తెలియదు. అందరూ ఆయన మనుషులే; ఎవ్వరూ ఆయన మనిషికాదు. ఇదీ ఈనాటి పరిస్థితి. వెంగళరావు అంటే ఆత్మీయుడుగా భావించేవారెవ్వరూ లేరన్నమాట. వెంకటగిరిరాజాలు ఇందుకు కొంత మినహాయింపేమో తెలియదు. బహుశా గునుపాటిని ఆ వరుసనే చేర్చవచ్చునేమో!

మొన్న టి. వ వ్యవహారమొచ్చింది. దానిపాటికది సర్దుబాటు కావడంతప్ప, ముఖ్యమంత్రి ప్రమేయం ఏమీలేదు. అవిశ్వాసంవద్దు అని వారించలేదు; బడ్జెట్‌ను ఓడించినందుకు మందలించలేదు; టి.వ.ను రద్దూచేయలేదు. ఇది సర్వప్రియత్వమవుతుందో; ఇపుడికి అసంతృప్తికరమవుతుందో చెప్పలేము.

మంత్రిత్వం విషయమే తీసుకోండి. ఒకరికి వస్తుందని గట్టి నమ్మకం; తమ సంగతి ఎట్లయినా వాళ్లకురాదని ఇతరుల వారి సంతృప్తి. ఈ రెండు అభిప్రాయాలు నిరాధారంగా వారిలో ఏర్పడినవికావు. ఇద్దరిలోనూ ముఖ్యమంత్రిగారు ఆ అభిప్రాయం కల్గించివుండాలని మావూహ.

—కొరవ 7 వ పేజీలో

# వదంతులు...

★ స్పీకరు శ్రీ రంగారెడ్డికి మంత్రిత్వం ఖాయమని బల్లగుద్ది చెప్తున్నారు. ఆయనకు మంత్రిత్వం రావడమే జరిగితే అది ఉపముఖ్యమంత్రిత్వంగానే వుండబోతుంది.

• రంగారెడ్డిగారు మంత్రి అయితే; స్పీకరు పదవి మన ఆర్. డి.ఆర్. గారిని వరిస్తుందని అంటారు. అది దశరథరామరెడ్డిగారికి అన్నివిధాలా తగిందిగా వుంటుంది.

★ ఆర్. డి. ఆర్. స్పీకరయితే, కోస్తా ఆంధ్ర అభివృద్ధిబోర్డు అధ్యక్షత శ్రీ వాజా రామనాథంకు (కృష్ణ జిల్లా) రావచ్చు నంటారు.

★ కర్నూలు జిల్లా నుండి పద్దూరు సుబ్బారెడ్డికి మంత్రిత్వం ఖాయమనే మాటకూడా వినివడుతున్నది.

★ అనగాని భగవంతరావు; శ్రీమతి టి. ఎన్. అనసూయాదేవి కాని-కిలారి గోపాలనాయుడుగారుకాని; తెలంగాణా నుండి నరసారెడ్డి, శేషులు —ఆయ్యే మంత్రులజాబితాలో వున్నారట.

—ఇవన్నీ కేవలం వదంతులే సుమా!

## శ్రీ సుబ్రహ్మణ్యా ఫైనాన్సియర్స్ (రిజిష్టర్డు)

**7/170 నారాయణమ్మవీధి - గూడూరు. ఫోన్: 557.**

**శ్రీ జి. యస్. రాయలు కళ్యాణ మండపమునందు 15-8-74 తేది జరుపబడిన**

**మా స్కీముయొక్క ప్రథమ "డ్రా" ఫలితములు:**

1-వ బహుమతి: రూ. 15,116 లు. నెం. 326 శ్రీ ఆండ్రగుడ్డు దశరథరామయ్య, తలమంచి, కోవూరు తా॥

2-వ బహుమతి- రూ. 5,116 లు, నెం, 72 శ్రీ చెన్నూరు జనార్దనరెడ్డి, చెర్లోపల్లి, నెల్లూరు తాలూకా.

3-వ బహుమతి: రూ. 3,116 లు. నెం. 1028 శ్రీ చల్లా లక్ష్మయ్య, గుండ్లవీడు, ఆత్మకూరు తాలూకా.

4-వ బహుమతి: రూ. 2,116 లు. నెం. 38 శ్రీ గాదంశెట్టి బాలయ్య, కొమరోలు, ప్రకాశంజిల్లా.

5-వ బహుమతి: రూ. 1,116 లు. నెం. 162 గోనుగుంట సుధామణి, మద్రాసు-1.

రూ. 516 ల బహుమతుల వివరములు: నెం. 1038; 1577; 1098; 1055; 1463; 506; 495: 171: 778: 798; 806: 1242; 756. 1210; 860; 764.

రూ. 316 ల బహుమతుల వివరములు: నెం. 111; 672; 353; 195; 1356; 1793; 35; 627; 1228; 1363; 896; 336 1504; 225.

కన్సొలేషన్ బహుమతులు: రూ. 100 లు. నెం. 325, 327; 71; 73; 1027; 1029; 37; 39; 161; 163.

—— ఇట్లు భాగస్తులు ——

1. శ్రీ తాతా చినసుబ్రహ్మణ్యం,
   చెన్నూరు ఫోన్: 484
2. శ్రీ దరిశి వెంకటనారాయణ.
   గూడూరు ఫోన్: 572 పిపి.
3. వువ్వాడ వెంకటసుబ్బయ్య,
   గూడూరు ఫోన్: 221 పిపి.
4. శ్రీ కందల వెంకటసుబ్బయ్య.
   గూడూరు ఫోన్. 549, 565
5. శ్రీ కొండూరు బసవరాజు,
   గూడూరు, ఫోన్సు: ఆఫీసు: 252 పిపి, రెసిడెన్సు: 524 పిపి.
6. శ్రీ కొండూరు గోవిందరాజు,
   గూడూరు ఫోన్: 532
7. శ్రీ చదలవాడ వెంకటశేషయ్య,
   గూడూరు ఫోన్: 368
8. శ్రీ వాయిగండ్ల వెంకటేశ్వర్లు,
   ఫోన్: 496 రెసిడెన్సు: 524,
9. డా. పాబోలు వెంకటేశ్వరులు, M. B. B. S.
   పామూరు
10. శ్రీ జొన్నా వీరాస్వామినాయుడు, M. Com.
    గూడూరు, ఫోన్: రెసిడెన్సు: 280; ఆఫీసు: 379.

# మంచి పాడిపశువులు

మనదేశంలో పాలఉత్పత్తి చాలా తక్కువగా వుండుటకు ముఖ్యకారణం ఎక్కువపాలిచ్చే పశువులు అధికసంఖ్యలో తగినశ్రద్ధ తీసుకోకపోవటమే. పాడిపశువులకు పుష్టికరమైన ఆహారమును ఉత్పత్తి చేయలేకపోవుటకూడా ఒక ముఖ్యకారణం.

### సంకరజాతి పశువులు

మనదేశపు ఆవులను హోల్‌స్టిన్-ఫ్రీషియన్, బ్రౌన్‌స్విస్, రెడ్‌డేన్, జెర్సీ మొదలైన మేలైన విదేశీజాతులతో కలిపి వాటికి పుట్టిన సంకరజాతి ఆవులద్వారా ఏడాదికి 3,000 నుండి 3,500 లీటర్ల పాల వరకూ ఉత్పత్తి చేయవచ్చునని నిరూపించబడింది. అదేవిధముగా శాస్త్రీయపద్ధతిని ఏడాది పొడుగునా పశుగ్రాసపు పంటలను పండించి హెక్టారుకు 2,000 క్వింటాళ్ల మేలైన పశుగ్రాసమును ఉత్పత్తి చేయవచ్చునని తేలింది. ఈ పశుగ్రాసముతో ఒక్కొక్క ఆవుకు 40 కి. గ్రా. ఆహారము చొప్పున పెట్టినట్లయితే 13 లేక 14 పాడి పశువులను మేపవచ్చును. ఈ పద్ధతిద్వారా రైతులు లాభదాయకముగా పాడిపశువులను పోషించవచ్చును.

ఐ. సి. ఎ. ఆర్.

### మేలైన పశువుల ఎంపిక

పశువుల ఎంపికను ప్రారంభించునప్పుడే రైతులు మేలైన పాడిపశువులను ఎన్నుకోవాలి. పాలిచ్చే ఆవు ఏడాదికి 2500 లీటర్లపాలను ఇచ్చినప్పుడే రైతు పెట్టుబడికి తగిన ఫలితము వుంటుంది. మేలైన ఎనుబోతులుకాని, సంకరజాతి ఆవులుకాని, గిత్తలుకాని పైన పేర్కొనిన పరిమాణములో పాలు ఇవ్వగలుగుతాయి. సాధారణరకములు మెతకవాని, పాలిచ్చుటకు అంతగా ఉపయోగించవు.

ఇప్పుడు దేశవ్యాప్తముగా కృత్రిమ సంపర్కముద్వారా మేలైన పశువులను వృద్ధిచేసే పథకము చేపట్టబడింది. ఈ సంకరఆవులు ఒక్కొక్కటి రూ 2500 కు లభించగలవు. కొద్ది సంవత్సరములలో ఇటువంటి ఆవులు దేశవ్యాప్తముగా తగిన ధరకు అందరికీ లభించగలవని ఆశించవచ్చును.

### ఎక్కువ పాలిచ్చే గేదెలు

హరియాణాలోని రోహతక్, గుజరాత్‌లోని సూరత్, మహసానాలో ప్రతిరోజు అధికపాలిచ్చే పాలపరిమాణమునునుసరించి ఒక కిలోగ్రాము పరిమితికి రూ. 200 నుండి రూ250ల చొప్పున మేలైన గేదెలు లభింపుతున్నాయి. రైతులు తమకు కావలసిన గేదెలరకములను ఆ ప్రాంతమునుండి తెప్పించుకొనవచ్చును.

—కొరవ 10వ పేజీలో

# మేలైన గడ్డి రకాలు

### మేలైన పశుగ్రాసపు మొక్కజొన్న రకాలు

గంగా-2, గంగా-3, గంగా-5 దక్కన్ సంకర రకాలు లేక సంయుక్త రకాలైన జవహర్, అంబర్, కిసాన్, విజయ్, సోనా, విక్రమ్, చొన్‌మార్ మొదలైనవి పశుగ్రాసపు పంటలుగా మేలైనవి.

### పశుగ్రాసంగా మొక్కజొన్న

మొక్కజొన్న మంచిరుచితో, రుచికరమైన పశుగ్రాసాన్నిస్తుంది. దక్షిణ దేశ ప్రాంతంలో పశుగ్రాసంగా దీనిని ఏడాదికి నాలుగు పర్యాయములు పండించవచ్చును.

### బెర్సీమ్

బెర్సీమ్‌ని పశుగ్రాసపు పంటలలో రాజా అని పిలుస్తారు. ఇది నవంబరు నెలనుండి మేనెలవరకూ ప్రొటీనులుఎక్కువగా లభించే పచ్చిరొట్ట నిస్తుంది.

### సంకర నేపియర్ గడ్డి

సంకర నేపియర్ గడ్డి పీకాడిపోయినప్పటికీ పుష్కలంగా పెరుగుతుంది. దీనికి ఎక్కువగా ఎరువును వేసినట్లయితే పుష్టికరమైన పశుగ్రాసం లభిస్తుంది.

### పశుగ్రాసపు పంటగా టియోసింటే

ఇది మొక్కజొన్నను పోలివుంటుంది. అయితే ఇది పుష్కలంగా పిలకలు పెట్టుతుంది. టియోసింటే కాలివర్షాలకు కూడా తట్టుకొని, కరిగిపోకుండా, నిటారుగా పెరుగుతుంది. మార్చి-ఏప్రిల్ నెలలలో చల్లి, మొదలునుండి 25–30 సెం. మీ. ఎత్తునుండి కోత ప్రారంభించినట్లయితే రెండు మూడుసార్లు తెగుతుంది.

(ఐ. సి. ఎ. ఆర్.)

పొయిట్రైర్

## ఆకాశం గగనం శూన్యం

[పొయిట్రీకి పెట్రికలో రంగరించి 'పొయిట్రైర్' అనే కొత్తపదం సృష్టిస్తున్నారు 'రసిక'. ఈ శీర్షిక ధారావాహికంగా ప్రచురింపబడుతుంది. — సం]

గ్రీష్మం మండిపోతోంది
నోరు ఎండిపోతోంది
కాని ఎప్పుడో ఎండిపోయింది
నిప్పులేదు—

ఆకలిపోని శరీరం
ఉడికిపోతోంది
కోరి బుజ్జుకు ఐమిసి
చేయి సానుచేసుకుంటోంది
గాలిలేదు—

స్వేచ్ఛ వెలిగిస్తామంటే
అందరం రాండి!
ఇంధనానికి శవనాలాలి
కాని, లేదురా!
నిప్పులేదు—

"కాప్పటి దున్నాయురా
ఎంతగొప్పలో నుండాలి"
అంటున్నది శాస్త్రం
చదివిస్తున్నది మది, భారతదేశంలో
మూర్ఖులతో తరగతి రైలుపెట్టెలో
చోటులేదు—

నిప్పులేదు, గాలిలేదు,
నిప్పులేదు, చోటులేదు
లేవని. పంచభూతాలలో
నాల్గుభూతాలు మాయమైనాయి.

అయితేనేం,
ఓ నా సహోదరుల్లారా!
మధ్యతరగతి మందభాగ్యుల్లారా!
పంచమభూతం మిగిలివుంది
పండుకుందాంరండి దాన్నైనా
దాని పంచతేరి, దాని కౌగిలించి
దక్కకుండా అందనిమెక్కిన
తక్కిన నాలుగుభూతాలనూ
కసితీరా తిట్టుకుంటూ
కన్నుమూద్దాంరండి!


యూరియా కొరతా?
పొటాష్‌వాడి ఈ కొరతనుంచి
బయటపడవచ్చు!



పొటాష్‌తో వాడితే యూరియా నుంచి అత్యధిక లాభాలు సాధించవచ్చు. అందువల్ల మీకు లభ్యమయే యూరియాతో పొటాష్ కలిపి వాడి పంటలనుంచి ఎక్కువ దిగుబడులు పొందవచ్చును

పొటాష్‌ను యూరియాతో కలిపి వాడితే • దుబ్బులో ఎక్కువ పిలకలు • ఎక్కువ వరికంకులు • కంకుల నిండుగా తాలులేని బరువైన గింజలు • మాగాణిలో బాక్టీరియావల్ల 40% వరకు నష్టపోయే నత్రజనిని కాపాడుతుంది • మాగాణి భూములలో హానికలిగించు 'పాచిని' (Algae) నిరోధిస్తుంది • ఎక్కువ నత్రజనివల్లవచ్చు వృధా పెరుగుదల నరికట్టి మొక్కలు ఎక్కువ దిగుబడుల నివ్వటానికి తోడ్పడును • మొక్కలకు రోగనిరోధక శక్తి పెరుగును

వాడండి! యూరియా+
పొటాష్
దఫాలవారిగా - నాటు ముందర, పంట పెరిగేటపుడు

IPSA

ఇండియన్ పొటాష్ లిమిటెడ్
హెడ్ ఆఫీసు : 8/9 తంబుశెట్టి వీధి, మద్రాసు-1.

IPCM-31 TEL

# 70 ఏళ్లనాటిమాట

[3వపేజీకొరవ]

ఇంకో మెట్టు పైకిపోయి, 1906 లో స్థాపింప బడిన ఆలిండియా ముస్లిం లీగును ఆకాశాని కెత్తేశాడు. ఆయనమాటలివి– "It is not merely desirable, but it is, for various reasons, essential that the Mahomedans should have a distinct and seperate organization which can successfully deal with the numberless subjects which specially interest and affect this community"

ఈ ధోరణి సమావేశ ప్రతినిధుల్లో తీవ్ర మైన సంచలనాన్నే కల్గించి వుంటాలి. ఆ కాన్ఫరెన్సులో ముస్లిం ప్రతినిధులు మొత్తం ఇద్దరే-నెల్లూరు కాంగ్రెస్ కర్త అబ్దుల్ రహిమాన్ సాహెబు, రైతు సయ్యద్ నైమతుల్లా ఖాదరిసాహెబు, ఆహ్వాన సంఘంలో ఈ ఇద్దరూకాక మరొక ముగ్గురున్నారు నెల్లూరు-అబ్దుల్ సత్తార్ సాహెబు, గూడూరు-మహమద్ ముల్లాషరీఫ్, గొలా గౌస సాహెబు.

వెంకట్రామయ్యర్ ఉపన్యాసానంతరం సభాధ్యక్షుడు కంది కృష్ణస్వామిరావు ప్రసంగంలోకూడా ముస్లిమ్ ప్రాతినిధ్యం ప్రస్తావనకు వచ్చింది. వెంకట్రామయ్యర్ అభిప్రాయాలను ఆయన సున్నితంగానే ఖండించారు. లెజిస్లేటివ్ కౌన్సిళ్ళను విస్తృతంచేస్తూ అంతకుమునుపే వచ్చిన రెగ్యులేషన్ను గురించి చెప్తూ-ముస్లిములకు ప్రత్యేక ప్రాతినిధ్యం యివ్వాలనే ప్రతిపాదన వల్ల విద్వేషాభిప్రాయాలకు తావిచ్చిందని, ఫిరోజ్ షా మెహతా, గోఖలే, జస్టిస్ చందవర్కార్ ప్రభృతులు ముస్లిములు కోర్తున్న ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని వ్యతిరేకిస్తున్నారని; విద్యాధికులైన భారతీయు లందరూ ఒకటే, ముస్లిములకు ఇతర కులాలవారికి సంఘర్షణ రావడానికి అవకాశంలేదు, కాబట్టి వారు ప్రత్యేక ప్రాతినిధ్యం కోరడంలో అర్థంలేదు అని అయ న్నాడు.

వెంకట్రామయ్యరు ముస్లిముల వకాల్తా తీసుకొని చేసిన సుదీర్ఘవాదన నంతట్నీ, కృష్ణస్వామిరావు నాలుగుమాటల్లో కొట్టి పారేశాడు. పైగా తన అభిప్రాయాన్ని బలపరచుకోడానికి గోఖలే తదితరులను ఉటంకిం చేశాడు.

ఇక అంతటితో ఆరోజుకు దానిమీద ఏ వివాదమూ రాకుండా సమావేశం ముగిం సిందికాని, మర్నాడు మరోరూపంలో అతిశయార్రై, తీర్మాన ప్రతిపాదనలు, చర్చలు గిర్చలు వచ్చేటప్పటికి వాతావరణం కాస్త వేడెక్కింది. కౌన్సిళ్ళ రిఫార్మ్ స్కీమును ఆమోదిస్తూ, దాన్ని అమలుపర చడానికేర్పడ్డ రెగ్యులేషన్ను 20 వ తీర్మానంలో తీవ్రంగా విమర్శించారు. రెండవ సాధారణ ఎన్నికల్లోగా రెగ్యులేషన్ను సవరించాలని, ప్రతి జిల్లావారికి సరైన ప్రత్యక్ష ప్రాతినిధ్యం వుండేట్లు సవరించా లని ఎ. ఆర్. అరుణాచల అయ్యర్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వి. నరసింగరావు బలపరచాడు. దానిమీద వెంకట్రామయ్యరు ముస్లిం ప్రాతినిధ్యం వర్గాలనుతీర్మానంలో యిమిడించడానికి సవరణ ప్రతిపాదించినట్టున్నాడు. అది సమావేశ ప్రతినిధుల్లో కలవరం, కలకలం కల్గించినట్లుంది. దీన్ని గురించే 'కృష్ణాపత్రిక' వార్తా కథనంలో– "మహమ్మదీయులకెక్కువ ప్రాతినిధ్యవరణాధికారప్రాప్తికే వారికి హిందువులకు లాభకరమని స్వాగత సభాధ్యక్షులువక్కాణించిన దాన్ని హిందూపత్రిక సాక్షేపణముగా విమర్శించుటలో, సామ్యవాదాగ్రగణ్యులగు శ్రీయుత సురేంద్రనాథబెనర్జీ, భూపేంద్రనాథవసు మున్నగు మహాసభ యుం సంస్కరణ ప్రకటనము న నిరాశులై సత్కార్యార్థనము నిరసించెనమని ప్రకటించుటయు తటస్థించి యుననేమో ఇరువదవ తీర్మానముకయి పెక్కు మార్పులు చేర్చుటతో, దుమారముల్, మాల గూర్చుటయు తటస్థించి వాద ప్రతివాదముతో బహుకాలము జరిగెను కడకు నెక్కువమార్పు కలిగియుండుటచే టి. వి. వెంకట్రామయ్యరు–రి మార్పుతో నిర్ణయం స్వీకరింపబడెను."

వెంకట్రామయ్యరు అభిప్రాయాలు వ్యక్తిగతమైనవే కాని సమావేశాన్ని ప్రతిఫలించవని రిపోర్టు పేర్కొనడంకూడా గమనించదగినదే! "It may not be inopportune to state here th the orthodox position of Conference on this subject was not definitely recorded in its Resolution (20), and that the views of the Chairman of the Reception Committee were offered as no more than his personal opinions and forecasts." ఈ మాటలనుబట్టే ఆనాటి సమావేశంలో వెంకట్రామయ్యరు ఉపన్యాసం ఎంత దుమారం లేపివుంటుందో ఊహించుకోవచ్చు. ఆయన అభిప్రాయాలు ఎట్లావున్నా, వాటికోసం ఆనాటి పరిస్థితుల్లో, అంతటి ప్రతినిధిసమూహానికి ఎదురీదడం సాహసమేకదా!

చివరికి వెంకట్రామయ్యరు సవరణను సవరించి, లోకల్‌బోర్డు, మునిసిపల్ ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీచేయడానికి అర్హత కల్గిన వారందరికీ, యూనివర్సిటీ పట్టభద్రులకు, పెంషను పొందుతున్న వారికి, గవర్నమెంట్ టైటిల్ హోల్డర్లకు ఓటుహక్కు యివ్వాలని ఒక క్లాజు చేర్చాడు. దానిమీదకూడా సమావేశంలో ఓటింగు జరిగింది. ఈ జిల్లా కాన్ఫరెన్సులో మొత్తం 32 తీర్మానాలు ఆమోదింపబడ్తే, వాటిలో ఓటింగుజరిపిన్నీ మెజారిటీ అభిప్రాయం ప్రకారం ఆమోదింపబడిన తీర్మానం ఇదొక్కటే. మరొక రెండు తీర్మానాలకు సంబంధించి ఒక్కొక్క 'డిసెంట్ ఓటు' నమోదు చేయబడ్డాయి. అంటే ఇప్పటి మాదిరి గొర్రెదాటు వ్యవహారం, కళ్ళుమూసుకొని చేతులెత్తే మొద్దుతనం అప్పట్లో వుండేది కాదన్నమాట.

ఒక ముస్లిముకు రాష్ట్రపతి పదవి లభించిన ఈ సమయంలో, డెబ్బయియేళ్ళనాడు మన జిల్లాసమావేశాల్లో ముస్లిం ప్రాతినిధ్యంమీద వచ్చిన వివాదాన్ని గుర్తుచేసుకోవడం కేవలం కాకతాళీయమే!

— — (సశేషం)

---

## బహుమానం రూ 200

## 2 బర్రెలు పోయినవి

నాతాలూకు రెండు బర్రెలు తప్పిపోయినవి. 1) పూటిబర్రె, పెద్దకొమ్ములు వెనుకకు వంగియుండును. వెనక కొమ్ములు రెండు సగము కలిసియుండును. రంగు అద్భుం నలుపు, 5 వ ఈతది. 2) నాటు బర్రె, నాలుగవఈత, కళ్ళు పుసులు కారుచుండును, వట్టిబర్రె. ఆచూకీగాని, పట్టియిచ్చినగాని పై బహుమతి ఇవ్వబడును.

బొమ్మా సుధాకరరెడ్డి
10-96 బాలాజీనగర్
నెల్లూరు.

---

## ఒంగోలులో

## యిల్లు అమ్మబడును

ఒంగోలున దుగ్గాండిబజారు శ్రీమరాజా వారి వీధిలో డోర్ 15-1/1-1 నంబరుగల మిద్దెయిల్లు విక్రయించబడును.

—వివరములకు—

మారెళ్ళ రామకృష్ణ,
రేగుంటపాడు పోస్టు
Kovur S. O. Nellore Dist.


## బస్సు, కారు, ట్రాక్టరు, ట్రక్కు యజమానులకు శుభవార్త!


ఏ బ్రాండుగాని, ఏ సైజుగాని టైరు సమస్యవున్నదా? 10 సం॥ అనుభవముగల

# ఎన్. టి. ఆర్. టైర్సు

ఫోను నంబరు 887

క్రొత్త టైర్ల డీలర్లు మరియు పేర్గాంచిన రీట్రేడర్సు

**15/16 సుబేదారుపేట - నెల్లూరు.**



ఎల్లప్పుడు అందుబాటులోవుండు మాతో సంప్రదించండి.
అన్ని డిపార్టుమెంటు టైర్లు రీట్రేడ్ చేయుటలోగాని,
క్రొత్తటైర్లు సప్లయి చేయుటలోగాని అప్రూవ్డ్ ధరలకే
యివ్వబడును.

N. T. R. TYRES, NELLORE (A. P.)


Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore A. P.